W-21

# Entrance Examinations - 2020

## M.A. Telugu

Time : 2 hours Max. Marks : 100

| Hall Ticket No. |
| --- |
| |

## INSTRUCTIONS

1. Write your Hall Ticket No. in the OMR Answer Sheet given to you. Also, write your Hall Ticket No. in the space provided above.

2. The question paper consists of 100 objective questions in **Two Parts : Part – A and Part – B** for 100 marks. Each question carries **one mark.**

3. There is **Negative** marking for **ALL** questions. Each wrong answer carries **0.33 mark**. No mark will be deducted for an unanswered question. Marks obtained in **Part A** will be used to resolve tie cases.

4. Answers are to be marked on the OMR Answer Sheet following the instructions provided thereon.

5. Please handover the OMR Answer Sheet at the end of the examination to the Invigilator. You may take the Question Paper after the examinations is over.

6. No additional sheet will be provided. Rough work can be done in the Question paper itself.

# M.A. TELUGU - 2020

## Objective Type Questions

**PART – A**

1. "నాది ప్రజల ఉద్యమం" అన్న కవి ఎవరు?

A) కందుకూరి B) కుందుర్తి C) గురజాడ D) జాషువా

2. మూలద్రావిడంలోని ఇ, ఈ, ఎ, ఏల ముందు ఉండే పదాది కకారం తెలుగులో ఇలా మారుతుంది.

A) చకారంగా B) టకారంగా C) ఖకారంగా D) పకారంగా

3. 'అంతరంగ తరంగాలు' నవలా రచయిత?

A) భాస్కరభట్ల కృష్ణారావు B) అంపశయ్య నవీన్

C) కాశీభట్ల వేణుగోపాల్ D) పరిమళా సోమేశ్వర్

4. శాసనాల్లో ఈ క్రియారూపాలు చాలా అరుదు.

A) వర్తమానకాల B) భూతకాల C) భవిష్యత్కాల D) క్త్వార్థక

5. గ్రంథాలు వెలువడిన కాలం ఆధారంగా సరైన వరుసను గుర్తించండి.

A) బాల వ్యాకరణము, ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు, తెలుగు వాక్యం, తెలుగు భాషాస్వరూపం

B) బాల వ్యాకరణము, తెలుగు వాక్యం, ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు, తెలుగు భాషాస్వరూపం

C) ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు, బాల వ్యాకరణము, తెలుగు వాక్యం, తెలుగు భాషాస్వరూపం

D) బాల వ్యాకరణము, తెలుగు వాక్యం, తెలుగు భాషాస్వరూపం, ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు

6. 'కుండీలో మర్రిచెట్టు' అన్న కవిత్వ సంపుటి ఎవరిది?

A) అఫ్సర్ B) యాకూబ్ C) సీతారాం D) విన్నకోట రవిశంకర్

7. 'ధర్మవడ్డీ' కథా రచయిత?

A) మా గోఖలే B) త్రిపురనేని గోపీచంద్

C) కొలకలూరి ఇనాక్ D) పెద్దిబొట్ల సుబ్బరామయ్య

8. 'ఆంధ్రభాషా సంజీవని' పేరుతో పత్రికను నడిపింది?

A) కొక్కొండ వేంకటరత్నం B) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి

C) పూండ్ల రామకృష్ణయ్య D) చిన్నయసూరి

9. రాయప్రోలు సుబ్బారావుగారు 'రమ్యాలోకము'లో స్తుతించిన 'కోకిలస్వామి' ఎవరు?

A) కాళిదాసు B) విశ్వనాథ సత్యనారాయణ C) నన్నయ D) వాల్మీకి

10. 'ఆంధ్ర మహాభాగవతం'లో ఆరవ స్కంధాన్ని రాసినవారు?

A) పోతన B) సింగన C) గంగన D) నారయ

11. 'సుశీల' కథ ఏ ప్రబంధంలో ఉంది?

A) పాండురంగ మహాత్మ్యం B) భీమఖండం

C) కళాపూర్ణోదయం D) కాశీ ఖండం

12. కింది అంశాలను గమనించండి. వీటిలో ఏ అంశాలు సరైనవి?

i. జయంతి రామయ్యగారి ఆధ్వర్యంలో ఆంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపించబడింది.

ii. గిడుగు, గురజాడ ఈ పరిషత్తులో సభ్యులు.

iii. ఆంధ్ర సాహిత్య పరిషత్తు మొదటి సంవత్సరసభ కాకినాడలో జరిగింది.

iv. ఆంధ్ర సాహిత్య పరిషత్తు మొదటి సంవత్సరసభకు కందుకూరి అధ్యక్షత వహించారు.

A) i, iii B) ii, iv C) i, ii D) i, ii, iv

13. 'రాజయోగసారం' అనే ద్విపద గ్రంథాన్ని రచించినది?

A) రంగాజమ్మ B) మధురవాణి C) ముద్దుపళని D) వెంగమాంబ

14. "విద్యుత్తులా ఊహించగల మనకు మద్యంలా పారే పాత ఛందస్సు పనికిరాదు" అన్నది?

A) ఆవంత్స సోమసుందర్ B) పఠాభి C) శ్రీ శ్రీ D) దాశరథి

15. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వీరయోధుల స్మృతికి చిహ్నంగా 'భువనఘోష' పేరుతో కావ్యాన్ని రచించినది?

A) రెంటాల గోపాలకృష్ణ

B) కె.వి.రమణారెడ్డి

C) గంగినేని వెంకటేశ్వర్లు

D) ఆవంత్స సోమసుందర్

16. 'ఝుంఝు' కవితా సంకలనాన్ని ఎవరికి అంకితం ఇచ్చారు?

A) వెంపటాపు సత్యం

B) ఆదిభట్ల కైలాసం

C) సుబ్బారావు పాణిగ్రాహి

D) భూమయ్య కృష్ణులకు

17. 'ఆంధ్రాస్కాట్' బిరుదుగల రచయిత?

A) పానుగంటి లక్ష్మీ నరసింహం B) దేవులపల్లి కృష్ణశాస్త్రి

C) మల్లాది రామకృష్ణశాస్త్రి D) చిలకమర్తి లక్ష్మీ నరసింహం

18. అల్లం రాజయ్య, సాహు ల నవలలను గుర్తించండి?

i) సరిహద్దు ii) జాతర iii) బాంచను కాల్మొక్కుత iv) కొమరం భీమ్

A) (i), (iii) B) (i), (iv) C) (iii), (iv) D) (ii), (iii)

19. 'దళిత సాహిత్యం – తాత్విక దృక్పథం' రచయిత?

A) జి. లక్ష్మీ నరసయ్య B) కత్తి పద్మారావు

C) పిల్లి శ్యాంసన్ D) బొజ్జా తారకం

20. ద్రావిడ భాషల్ని సమీకరించి, ద్రావిడ వ్యుత్పత్తి పదకోశాన్ని నిర్మించినవారు?

i) బరో ii) ఎమెనో iii) కాల్డ్వెల్ iv) గ్రియర్ సన్

A) (i), (iv) B) (ii), (iii) C) (iii), (iv) D) (i), (ii)

21. 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర' గ్రంథ రచయిత?

A) బాలాంత్రపు రజనీకాంతరావు B) వేటూరి ఆనందమూర్తి

C) నూకల చినసత్యనారాయణ D) వింజమూరి విజయలక్ష్మి

22. సుభాషిత త్రిశతిని రచించిన వారు

A) భోజుడు B) భర్తృహరి C) భానుడు D) విష్ణుశర్మ

23. దధ్యార్థంలో 'దఘ్నచ్' అనే ప్రత్యయం ఏ అర్థాన్ని తెలుపుతుంది?

A) లోతు B) రంగు C) కలది D) కలవాడు

24. 'గోద' అనే పదం?

A) కృదంతం B) శబ్దపల్లవం C) స్త్రీ సమం D) తద్ధితం

25. 'రాధికా స్వాంతనం' కావ్యంలో రాధాకృష్ణులకు మధ్య రాయబారం నడిపినది?

A) చెలికత్తె B) హంస C) పావురం D) చిలుక

**PART - B**

26. 'వర్ణన రత్నాకరం' సంకలనకర్త?

A) దాసరి లక్ష్మణస్వామి B) వేలూరి శివరామ శాస్త్రి

C) మాచిరాజు సీతాపతిరావు D) చెలికాని వెంకట నరసింహారావు

27. 'అజచరిత్ర' అనే ప్రౌఢ ప్రబంధాన్ని రచించిన కవి?

A) మండపాక పార్వతీశ్వరశాస్త్రి B) చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

C) మతుకుపల్లి నృసింహకవి D) సూర్య ప్రకాశకవి

28. 'విగ్రహతంత్ర విమర్శనము' గ్రంథ రచయిత?

A) జయంతి రామయ్య B) కందుకూరి వీరేశలింగం

C) కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి D) శివ శంకర పాండ్య

29. 'వీర తెలంగాణ – నా అనుభవాలు: జ్ఞాపకాలు' రచయిత?

A) పుచ్చలపల్లి సుందరయ్య B) జయధీర్ తిరుమలరావు

C) రావి నారాయణరెడ్డి D) దేవులపల్లి రామానుజరావు

30. 'రేపటి స్వర్గం' కావ్యాన్ని రచించినది?

A) అరిపిరాల విశ్వం B) విద్వాన్ విశ్వం

C) మధురాంతకం రాజారాం D) నండూరి రామ్మోహన్ రావు

31. సరైన జతలను గుర్తించండి?

i. నేటి తెలుగు: వర్ణసమామ్నాయం అ. భద్రిరాజు కృష్ణమూర్తి

ii. ఆంధ్ర భాషా భూషణము ఆ.తూమాటి దొణప్ప

iii. వేయి శబ్ద విచారము ఇ. ఎమ్. కందప్పచెట్టి

iv. భాషాచారిత్రక వ్యాసావళి ఈ. మూలఘటిక కేతన

A) i. అ ii. ఆ iii. ఇ iv. ఈ B) i. అ ii. ఈ iii. ఇ iv. ఆ

C) i. ఆ ii. ఈ iii. అ iv. ఇ D) i. అ ii. ఇ iii. ఈ iv. ఆ

32. 'శశి విషాణం' కలం పేరుతో వ్యంగ్య కవితలు రాసిన వారు?

A) జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి B) గోపాల చక్రవర్తి

C) రాంభట్ల కృష్ణమూర్తి D) గజ్జల మల్లారెడ్డి

33. కింది వాటిలో సి. నారాయణ రెడ్డి రచనలను గుర్తించండి?

i) ఏటికేదాది ii) పైలా పచ్చీసు iii) మనిషీ – చిలుక iv) మరో హరివిల్లు

A) (i), (iv) B) (ii), (iii) C) (i), (ii) D) (iii), (iv)

34. 'ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు' రచయిత?

A) జి.వి. సుబ్రహ్మణ్యం B) కె. కె. రంగనాథాచార్యులు

C) కొత్తపల్లి వీరభద్రరావు D) ముదిగొండ వీరభద్రయ్య

35. 'మరపురాని మనిషి' పుస్తక రచయిత?

A) తిరుమల రామచంద్ర B) వేటూరి ప్రభాకరశాస్త్రి

C) మరుపూరు కోదండరామిరెడ్డి D) కె.వి.రమణారెడ్డి

36. 'తెలుగులో ఛందోరీతులు' గ్రంథ రచయిత?

A) రావూరి దొరస్వామి B) గిడుగు సీతాపతి

C) పాటిబండ మాధవశర్మ D) కురుగంటి సీతారామయ్య

37. 'ప్రతీకాత్మక విమర్శ'ను ఆంగ్లంలో ఇలా అంటారు?

A) Symbolist criticism B) Practical criticism

C) Textual criticism D) New criticism

38. 'నా సిరల నుండి జీవ ధాతువులు స్రవిస్తే ఈ దేశం సస్యశ్యామలమై సిరులు కురిసింది' అన్నది?

A) బోయి భీమన్న B) కలేకూరి ప్రసాద్

C) పైడి తెరేష్ బాబు D) సతీష్ చందర్

39. 'సుజాత తిరస్కరించి ఘోరంగా అవమానించబడింది' అన్న వాక్యంలో సుజాత?

A) క్త్వార్థక క్రియకు కర్మ B) ప్రధాన క్రియకు కర్త

C) క్త్వార్థక క్రియకు కర్త D) ప్రధాన క్రియకు క్రియ

40. కత్తి పద్మారావు రచనలను గుర్తించండి?

i) జన గీతం ii) దేశం డైరీ iii) నాలాగే గోదావరి iv) పునాది రాయి

A) (i), (iv) B) (ii), (iii) C) (iii), (iv) D) (i), (ii)

41. 'వాఙ్మయ చరిత్ర సంగ్రహము' గ్రంథ రచయిత?

A) వంగూరి సుబ్బారావు B) కల్లూరు వెంకటనారాయణ

C) ఖండవల్లి లక్ష్మీరంజనం D) కందుకూరి వీరేశలింగం

42. నన్నెచోడుని వస్తుకవితకు స్ఫూర్తి?

A) వాల్మీకి B) వ్యాసుడు C) భారవి D) కాళిదాసు

43. ఆంధ్రుల సంస్కృతి – చరిత్ర రచించినది?

A) కంభంపాటి సత్యనారాయణ B) సురవరం ప్రతాపరెడ్డి

C) ఏటుకూరి బలరామమూర్తి C) పి.వి. పరబ్రహ్మశాస్త్రి

44. ఆంధ్రమహాభారతంలో కృష్ణరాయబారంగల పర్వం?

A) శాంతి పర్వం B) ఉద్యోగ పర్వం C) సభా పర్వం D) మౌసల పర్వం

45. 'విధి నా సారథి' పేరుతో స్వీయ చరిత్ర రాసుకున్నది?

A) అక్కిరాజు రమాపతిరావు B) ఎస్. వి. రామారావు

C) పొత్తూరి వెంకటేశ్వరరావు D) పి. వి. నరసింహారావు

46. పూర్వకాలంలో చేరనాడుగా వ్యవహరింపబడిన ప్రాంతం?

A) కేరళ B) తమిళనాడు C) తెలంగాణ D) ఆంధ్రప్రదేశ్

47. బొబ్బిలి యుద్ధం ఎవరెవరికి జరిగింది?

i. విజయరామరాజు ii. రంగా రాయుడు iii. బ్రహ్మనాయుడు iv. నల్లసిద్ధిరాజు

A) (i), (ii) B) (ii), (iii) C) (iii), (iv) D) (i), (iv)

48. ఈ కింది వాద్యాలను జతపరచండి

i. పంబలవారు అ. జమిడిక

ii. బవనీలు ఆ. పంబజోడు

iii. కొమ్ములవారు ఇ. బుడిగలు

iv. జంగాలు ఈ. కొమ్ము

A) i. అ, ii. ఆ, iii. ఇ, iv. ఈ B) i. ఈ, ii. ఇ, iii. ఆ, iv. అ

C) i. ఇ, ii. ఈ, iii. అ, iv. ఆ D) i. ఆ, ii. అ, iii. ఈ, iv. ఇ

49. 'మాకొద్దీ నల్ల దొరతనము' అనే గేయాన్ని రచించింది ఎవరు?

A) బోయి భీమన్న B) ఆచంట మల్లన్న C) కుసుమ ధర్మన్న D) చరిగొండ ధర్మన్న

50. 'పడమటి గాలి' ఏ సాహిత్య ప్రక్రియకు చెందిన రచన?

A) కవిత్వం B) నాటకం C) నవల D) కథ

51. 2019, కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం ఏ రచనకు వచ్చింది?

A) శప్త భూమి B) నీల C) మా ఎర్ర ఓబన్న పల్లె D) ఆపా

52. 'ఆకలి నృత్యం' కవితా సంపుటి రచయిత్రి?

A) శిలాలోలిత B) రేవతీ దేవి C) శీలా సుభద్రా దేవి D)జాజుల గౌరీ

53. తెలుగు పదాలు ప్రవేశించిన ప్రాకృతభాషా కావ్యం ఏది?

A) అంధక అట్టకథ B) కువలయమాల C) వినయపిటకం D) గాథాసప్తశతి

54. సంస్కృత భారతంలో ఎన్ని ఉపపర్వాలు ఉన్నాయి?

A) 25 B) 100 C) 50 D) 108

55. 'కవికర్ణరసాయనం' అనే పేరుగల గ్రంథం

A) భీమేశ్వర పురాణము B) క్రీడాభిరామం

C) మాంధాతృ చరిత్ర D) శృంగార నైషధము

56. సప్తర్షులు చూసిన బోయపల్లె వర్ణన ఏ కావ్యంలో ఉంది?

A) రామాయణం B) వాల్మీకి చరిత్ర C) శృంగార సావిత్రి D) నలచరిత్ర

57. నగ్నముని 'తూర్పుగాలి' కవితా సంపుటికి ముందుమాట రాసింది ఎవరు?

A) దేవులపల్లి కృష్ణశాస్త్రి B) విశ్వనాథ సత్యనారాయణ

C) సింగిరెడ్డి నారాయణ రెడ్డి D) శ్రీరంగం శ్రీనివాసరావు

58. 'వచన కవితా పితామహుడు'గా ఎవరిని పేర్కొంటారు?

A) కుందుర్తి ఆంజనేయులు B) చెరబండరాజు

C) దాశరథి కృష్ణమాచార్యులు D) రాయప్రోలు సుబ్బారవు

59. అవధానంలో 'పృచ్ఛకుడు' అంటే?

A) చెప్పేవాడు B) వినేవాడు C) అడిగేవాడు D) చూసేవాడు

60. 'వందేళ్ళ కథకు వందనాలు' గ్రంథ సంపాదకుడు?

A) ద్వా.నా. శాస్త్రి B) దేవరాజు మహారాజు

C) వాడ్రేవు చినవీరభద్రుడు D) గొల్లపూడి మారుతిరావు

61. సరైన జతలను గుర్తించండి–

i. ఆంధ్ర చంద్రాలోకం అ. రామరాజభూషణుడు

ii. లక్షణ దీపిక　　　　　　　　ఆ. గౌరన

iii. కావ్యాలంకార సంగ్రహం　　　　ఇ. లింగమగుంట తిమ్మకవి

iv. సులక్షణ సారం　　　　　　　ఈ. కేతన

ఉ. అడిదము సూరకవి

A) i. ఈ ii. ఇ iii. ఆ iv. అ　　　　B) i. ఇ ii. ఉ iii. అ iv. ఈ

C) i. ఉ ii. ఆ iii. అ iv. ఇ　　　　D) i. అ ii. ఆ iii. ఇ iv. ఈ

62. ఇక్కడ పేర్కొన్న తెలుగు కవిత్వ ధోరణులు ప్రారంభమైన కాలాన్ని అనుసరించి అవరోహణ క్రమంలో ఉన్న సరియైన సమాధానాన్ని గుర్తించండి.

A) ముస్లిం మైనారిటీ కవిత్వం, దళిత కవిత్వం, అభ్యుదయ కవిత్వం, భావ కవిత్వం

B) దళిత కవిత్వం, ముస్లిం మైనారిటీ కవిత్వం, భావ కవిత్వం, అభ్యుదయ కవిత్వం

C) అభ్యుదయ కవిత్వం, భావ కవిత్వం, ముస్లిం మైనారిటీ కవిత్వం, దళిత కవిత్వం

D) ముస్లిం మైనారిటీ కవిత్వం, అభ్యుదయ కవిత్వం, దళిత కవిత్వం, భావ కవిత్వం

63. విరియాల కామసాని వేయించిన శాసనంలోని పద్యాలు

A) మత్తేభ, శార్దూలాలు　　　　B) కందము, మధ్యాక్కర

C) చంపకమాల, ఉత్పలమాల　　　　D) తరువోజ, అక్కరలు

64. 'కేయూరబాహు చరిత్రము'నకు ఆధార గ్రంథం

A) కథాసరిత్సాగరం　　　　B) బృహత్కథ

C) గాథాసప్తశతి　　　　D) విద్ధసాలభంజిక

65. ఆముక్తమాల్యదలోని మాలదాసరి/గోసంగి కథకు మూలం

A) విష్ణుపురాణం B) బ్రహ్మపురాణం

C) వరాహపురాణం D) నాలాయిర ప్రబంధం

66. చూడక, రాక, అనక, వినక లాంటి పదాలను వ్యాకరణ పరిభాషలో ఏమంటారు?

A) వ్యతిరేక ధాతుజ విశేషణం B) వ్యతిరేక క్త్వార్థకం

C) భూత ధాతుజ విశేషణం D) తద్ధర్మ ధాతుజ విశేషణం

67. తెలుగు సంస్కృత భాషాజన్యం కాదని నిరూపించినవారు

A) విలియం కాంబెల్ B) విలియం బ్రౌన్ C) రాబర్ట్ కాల్డ్వెల్ D) W.H. ఆడెన్

68. 'ఈహామృగం' అనే రూపకానికి లక్షణాలు

A) ఏకాంకిక, సుప్రసిద్ధ కథ B) నాలుగు అంకాలు, ప్రసిద్ధ కథ

C) ఏకాంకిక, బహుపాత్రలు D) ఆరు అంకాలు, బహుపాత్రలు

69. ప్రమాణ భాష ప్రధాన లక్షణం

A) వైవిధ్యభరితం B) ఇష్టానువర్తి C) ఏకరూపత్వం D) చంచలత్వం

70. 'అనువాద సమస్యలు' పుస్తక రచయిత

A) రాచమల్లు రామచంద్రారెడ్డి B) చేకూరి రామారావు

C) తూమాటి దొణప్ప D) భద్రిరాజు కృష్ణమూర్తి

71. కిందివారిలో కల్పనా సాహిత్యానికి జ్ఞానపీఠ పురస్కారం పొందినవారు

A) విశ్వనాథ సత్యనారాయణ B) రావూరి భరద్వాజ

C) సి. నారాయణ రెడ్డి D) గుంటూరు శేషేంద్రశర్మ

72. బతుకమ్మ పండుగను ఏ మాసంలో జరుపుకుంటారు?

A) కార్తీకం B) ఫాల్గుణం C) మాఘం D) ఆశ్వయుజం

73. 'కళ్యాణి' కథా రచయిత ఎవరు?

A) గుడిపాటి వెంకటచలం B) వేంకట సాంఖ్యాయన శర్మ
C) గురజాడ అప్పారావు D) బండారు అచ్చమాంబ

74. 'హైదరాబాదు నగరము' ఏ సమాసము?

A) బహువ్రీహి B) సంభావన పూర్వపద కర్మ ధారయము
C) ద్విగు D) విశేషణ పూర్వపద కర్మదారయము

75. "గాయపడిన కవి గుండెల్లో రాయబడని కావ్యాలెన్నో" అన్న కవి ఎవరు?

A) కాళోజి నారాయణరావు B) దాశరథి రంగాచార్య
C) దాశరథి కృష్ణమాచార్య D) సురవరం ప్రతాపరెడ్డి

76. తెలుగు కావ్యాల్లో తొలిసారిగా షష్ఠ్యంతాల్ని ప్రవేశపెట్టిన కవి?

A) నన్నయ B) నన్నెచోడుడు C) తిక్కన D) ఎఱ్ఱన

77. నాయిక తప్ప నాయకుడు లేని కాళ్ళకూరి గోపాలరావుగారి కావ్యం?

A) కష్టకమల B) కడపటి వీడ్కోలు C) మల్లికాంబ D) స్నానఘట్టము

78. 'కూలిరాజు' నాటక రచయిత

A) ఆత్రేయ B) సుంకర సత్యనారాయణ
C) బోయి భీమన్న D) కొప్పరపు సుబ్బారావు

79. 'భ్రమణ కాంక్ష' ఎవరి యాత్రా రచన?

A) దాసరి అమరేంద్ర B) లోకేశ్ C) ఎన్. గోపి D) ఎం. ఆది నారాయణ

80. '100 Years of Telugu Literary Criticism' గ్రంథ రచయిత?

A) వడలిమందేశ్వరరావు B) ఎస్వీరామారావు

C) వెల్చేరు నారాయణరావు D) ముదిగొండ వీరభద్రయ్య

81. "పాయకపాకశాసనికిభారత ఘోరరణంబునందు నా" – ఈ పద్యపాదంలో గల వృత్తం?

A) చంపక మాల B) ఉత్పల మాల C) శార్దూలం D) మత్తేభం

82. "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే" అన్న శ్లోకం ఏ కావ్యం లోనిది?

A) రఘువంశం B) మార్కండేయపురాణం

C) ఉత్తర రామచరితం D) దుష్యంతోపాఖ్యానం

83. పటపట, చకచక, కుతకుత అనేవి

A) జాతీయాలు B) ప్రతిధ్వని రూపాలు C) ధ్వన్యనుకరణలు D) జంట పదాలు

84. ద్రావిడ భాషల్లోని వింతాక్షరం తెలుగులో ఇలా మారింది

A) హ్, చ్, య్ B) డ్, ళ్, ర్ C) ళ్, య్, ర్ D) డ్, ర్, య్

85. 'ఆద్యంతాలు లేనిదే కథానిక' అన్నదెవరు?

A) ఓ. హెన్రీ B) టాల్స్టాయ్ C) గోర్కీ D) చెకోవ్

86. "ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిర బిందువు,
నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు" అన్న కవి ఎవరు?

A) రాయప్రోలు సుబ్బారావు B) దేవరకొండ బాలగంగాధర తిలక్

C) నాయని సుబ్బారావు D) కవికొండల వెంకటరావు

87. పంచ కావ్యాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన కావ్యం

A) మేఘసందేశము B) రామాయణము

D) సౌందర నందము D) జాంబవతీ పరిణయము

88. అధికరణార్థంలో వచ్చే విభక్తి

A) ద్వితీయా విభక్తి B) ప్రథమా విభక్తి C) సప్తమీ విభక్తి D) షష్ఠీ విభక్తి

89. 'మా నాయన బాలయ్య' పేరుతో జీవిత చరిత్రను రచించినవారు?

A) వినయ్ సీతాపతి B) వై.బి. సత్యనారాయణ

C) ద్వా.నా. శాస్త్రి D) జాషువా

90. అన్యపదార్థ ప్రధానమైన సమాసం

A) ద్వంద్వ సమాసం B) అవ్యయీభావ సమాసం

C) తత్పురుష సమాసం D) బహువ్రీహి సమాసం

91. ఈ కింది వాటిలో ఏది అకర్మక క్రియ?

A) తిను B) తిరుగు C) తాగు D) తిట్టు

92. శాకుంతలమును మొదట ఆంగ్ల భాషలోకి అనువదించిన ఆంగ్లేయుడు

A) Maxmuller B) Bloomfield

C) Sir William Jones D) A B Keith

93. ప్రౌఢ వ్యాకరణమునకు మరొక పేరు

A) ఆంధ్ర శబ్దచింతామణి B) ప్రక్రియా కౌముది

C) లక్షణసార సంగ్రహము D) త్రిలింగ లక్షణ శేషము

94. 'మధురా విజయము'ను రచించిన కవయిత్రి

A) గంగాదేవి B) మధురవాణి C) రామభద్రాంబ D) విజ్జిక

95. విద్యాలయము =

A) విద్య + ఆలయము B) విద్య + అలయము

C) విద్యా + ఆలయము D) విద్యా + లయము

96. తెలుగులో మొదటి పద్య వ్యాకరణము

A) ప్రౌఢ వ్యాకరణము B) ఆంధ్రభాషా భూషణము

C) బాలవ్యాకరణము D) లక్షణసార సంగ్రహము

97. 'కాలం తెచ్చిన మార్పు' కథల సంపుటి రచయిత

A) గూడ అంజయ్య B) కాలువ మల్లయ్య

C) పెద్దింటి అశోక్ కుమార్ D) బి.ఎస్. రాములు

98. 'అతని సమక్షంలో' కవిత్వాన్ని రచించినది

A) మెహజబీన్ B) పాటిబండ్ల రజని C) కుప్పిలి పద్మ D) షాజహానా

99. అమరసింహుడు రాసిన నిఘంటువు

A) విశ్వ నిఘంటువు B) మేదినీ కోశము

C) నామలింగానుశాసనము D) నానార్థ రత్నమాల

100. కాళిదాసుకు గల బిరుదు

A) కవికుల గురువు B) కవిరాజ శిఖామణి

C) కవితా పితామహుడు D) కవి సార్వభౌముడు

# University of Hyderabad
## Entrance Examinations - 2020

School/Department/Centre : **Humanities/Telugu**
Course/Subject/Code : **M.A. / Telugu (W - 21)**

| Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer |
|---|---|---|---|---|---|---|---|
| 1 | C | 26 | A | 51 | A | 76 | B |
| 2 | A | 27 | C | 52 | C | 77 | D |
| 3 | D | 28 | B | 53 | D | 78 | C |
| 4 | A | 29 | C | 54 | B | 79 | D |
| 5 | B | 30 | A | 55 | C | 80 | A |
| 6 | D | 31 | B | 56 | B | 81 | B |
| 7 | B | 32 | C | 57 | D | 82 | A |
| 8 | A | 33 | D | 58 | A | 83 | C |
| 9 | D | 34 | B | 59 | C | 84 | B |
| 10 | B | 35 | A | 60 | D | 85 | D |
| 11 | A | 36 | B | 61 | C | 86 | B |
| 12 | C | 37 | A | 62 | A | 87 | A |
| 13 | D | 38 | B | 63 | C | 88 | C |
| 14 | D | 39 | C | 64 | D | 89 | B |
| 15 | B | 40 | D | 65 | C | 90 | D |
| 16 | C | 41 | B | 66 | B | 91 | B |
| 17 | D | 42 | C | 67 | C | 92 | C |
| 18 | B | 43 | A | 68 | B | 93 | D |
| 19 | A | 44 | B | 69 | C | 94 | A |
| 20 | D | 45 | C | 70 | A | 95 | C |
| 21 | A | 46 | A | 71 | B | 96 | B |
| 22 | B | 47 | A | 72 | D | 97 | D |
| 23 | A | 48 | D | 73 | A | 98 | A |
| 24 | C | 49 | C | 74 | B | 99 | C |
| 25 | D | 50 | B | 75 | C | 100 | A |

Note/Remarks:

**Signature**
**School/Department/Centre**